సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 6 జూలై 2024 పేజీలు 9

# రేపే గోల్కొండ బోనాలు

• గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల్లో ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నాం • జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్: ఈనెల 7వ తేదిన ప్రారంభం అయ్యే గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాల జాతరకు విచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా పకడ్బందిగా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక (ఏల్లమ్మ) అమ్మవార ఆలయంను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ కె. శ్రీనివాసరెడ్డితోకల్సి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదిన గోల్కొండ కోటలో అమ్మవారికి భక్తులు తొలి బోనం పూజ కార్యక్రమాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుననందున ,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. భక్తులు ఏలాంటి అసౌక ర్యాలు కలుగకుండా చూడాలని, పారిశుద్ధ్యం పూర్తిగా బాగుగా ఉండేవి. దంగా చూసుకోవాలని ఆయన సూచి ంచారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని,

మిగతా 2లో

## సమస్యలు త్వరలోనే పరిష్కారం చేస్తా

### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : సరూర్ నగర్ డివిజన్ లోని శంకర్ నగర్ బస్తీ లో నీ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని మహేశ్వరం నియోజక వర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్లో స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ముఖ్యంగా కాలనీ పక్కన వున్న గ్రేవ్ యార్డ్ లో కొంతమంది ఆకతాయిలు కూర్చొని గంజాయి డ్రగ్స్ కు బానిసలు అయ్యి కాలనీవాసులకు

మిగతా 2లో

## సంపత్ ఏందయ్యా ఈసంతా

కలెక్షన్ కింగ్ అవతారమెత్తిన మున్సిలు .... ఆరిఫ్, కుమార్... కలిస్తే కట్టిస్తాం...కలవకపోతే కూల్చేస్తాం



ఖైరతాబాద్,మేజర్న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అడ్డగోలుగా లూ టీ చేసిందని ఆ ప్రభుత్వాన్ని తీసి బండకు కొట్టేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచిగాపని చేస్తుందని ప్రజలు

మిగతా 2లో

# వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వద్దు

## కమిషనర్ ఆమ్రపాలి కాట

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వహించవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో ఈ ఈ ఎస్ ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమీషనర్ లతో వీధి దీపాల నిర్వహణ పై కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రాత్ర సమయంలో వీధి దీపాలు వెలుగకపోతే ప్రజలు ఇబ్బందులు పడతారని, వెంటనే స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సిటీ లో డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలి, వర్ష కాల నేపథ్యంలో వెంటనే

మిగతా 2లో



# సంపత్ ఏందయ్యా ఈసంతా

**మొదటి పేజి తరువాయి :** ఆదరించి అధికారం ఇస్తే అందులోని కొంతమంది జిహెచ్ఎంసి అధికారులు ప్రభుత్వ పేరును బ్రష్టు పట్టిస్తున్నారు . ముఖ్యంగా ఖైరతాబాద్ జోన్ సర్కిల్ 18లో దాదావు 3 నెలల నుండి సెక్షన్ ఆఫీసర్ ఆఫీస్ కు రాకుండా ఉండడం తో ఏసిపి సంపత్ ఏక చక్రాధిపతి గా వ్యవహారం నడిపిస్తూ జిహెచ్ఎంసి ఖజానాకు దాదావు నెలకు వంద కోట్ల రూపాయల వరకు నష్టం చేస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా సర్కిల్ 18 బజారాహిల్స్, జూబ్లీహిల్స్ విఐపి ప్రాంతం కావడంతో ఇక్కడ గజం స్థలం రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు పలుకుతుంది. దాంతో కొంత మంది బిల్డర్లు 200 గజాల స్థలాన్ని డెవలప్ మెంట్ కు తీసుకొని సెల్లార్ వేస్తూ నాలుగు అంతస్తులు వరకు నిర్మిస్తుంటారు. అలాంటి బిల్డర్లను మచ్చిక చేసుకొని ఏసిపి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ జిహెచ్ఎంసి ఖజానా కు కోట్ల రూపాయల ఆదాయాన్ని గండి కొడుతున్నట్లు సమాచారం. ఇదంతా ఒకెత్తు అయితే సూత్రదారి, పాత్రదారులు ఇద్దరు మున్సిలు (చైన్ మెన్) ఆరీఫ్, కుమార్ వీరిద్దరు ఏసిపి కి నమ్మిన బట్టు లా ప్రవర్తిస్తుంటారు. వీరి డ్యూటీ ఉదయం 8గంటల నుండి రాత్ర 8గంటల వరకు సర్కిల్ 18 మొత్తం కలియతిరుగుతూ ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగినా, పార్కులు కబ్జాకు గురైన వెంటనే అక్కడకు వాలిపోతారు. మరుసటి రోజు సార్ రమ్మంటున్నారని, అతనికి కబురు పంపిస్తారు. వారు రానిచో తెల్లారి వారికో డమ్మీ నోటీసు కుమార్ అనే చైన్ మెన్ అందజేస్తాడు. అప్పటికి రాకపోవడంతో రెండవ రోజు ఆరీఫ్ అనే చైన్ మెన్ రెండవ నోటీసు అక్రమ నిర్మాణ, పార్కు కబ్జా దారునికి ఇస్తూ నీ పై జోనల్ కమిషనర్, విజిలెన్స్ లెవల్ లో ఫిర్యాదు వెళ్లిందని, వెంటనే వచ్చి ఏసిపి ని కలవాలని హుకుం జారీ చేస్తాడు. దాంతో భయబ్రాంతులకు గురైన ఆక్రమణ దారులు ఏసిపి ని కలవడానికి ప్రయత్నిస్తారు. కానీ ఏసిపి ఎప్పుడు కూడా ఆఫీస్ లో ఉండడు ఉన్నా కలవడు. వారిని బయట, హోటళ్లలో కలిసి సంప్రదింపులు జరిపి సెల్లార్ కు ఒక రేటు, స్లాబ్ కు ఒక రేటు, కబ్జా అయిన పార్కు గజానికి ఒక రేటు అని నిర్ణయించి అక్కడ నుండి వెళ్లిపోతారు. మరుసటి రోజు అక్రమ నిర్మాణ, కబ్జాదారుల దగ్గరకు ఆరీఫ్ అనే చైన్ మెన్ వెళ్లి వారు ఇచ్చిన ముడుపులు ముగ్గురు కలిసి పంపకాలు చేసుకుంటారని సమాచారం. ఈ తతంగం అంతా గత మూడు నెలల నుండి జోరుగా నడుస్తుందని, దాదావు ఈ మూడు నెలల్లో వీరు 20కోట్ల రూపాయల వరకు జిహెచ్ఎంసి కి గండి కొట్టి వారి జేబులు నింపుకుంటున్నట్లు సమాచారం. గత కొద్ది రోజుల క్రితం జూబ్లీహిల్స్ 92లో తాజ్ మహల్ హోటల్ పక్కన కాఫీ షాప్ యజమాని జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించడంతో అతని దగ్గరకు ముందు కుమార్ అనే చైన్ మెన్ మొదటి నోటీసు ఇవ్వగా అతను రాలేదు. కొద్ది రోజుల తర్వాత ఆరీఫ్ అనే మున్సి రెండో నోటీసు ఇచ్చారు. అయినను ఆ అక్రమ నిర్మాణ యజమాని ఆఫీస్ కు రాకుండా రాజకీయ నాయకురాలితో ఫోన్ చేయించాడు. అది ధ్యాఎప్టిలో పెట్టుకున్న ఏసిపి సంపత్ హుటాహుటిన బుల్డోజర్ ను తీసుకువెళ్లి కూల్చివేశారు. కొద్ది రోజుల తర్వాత కాఫీ షాపు యజమాని ఏసిపి సంపత్ ను సంప్రదించగా మాకు చెప్పకుండా ఎలా నిర్మాణం చేస్తావని హుకుం జారీ చేసి, మీరు ఆరీఫ్ ను కలవాలని చెప్పి వెళ్లిపోయారు. దాంతో కాఫీ షాపు యజమాని ఆరీఫ్ ను కలిసి ముడుపులు చెల్లించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నట్లు సమాచారం. బంజారాహిల్స్ రోడ్ నెం.10 ఇన్ కం ట్యాక్స్ కాలనీ ఎదురుగా బాబు జగ్జీవన్ రామ్ భవన్ పక్కన ఓ ప్రముఖ బిల్డర్ 800 గజాల స్థలంలో సెల్లార్, జి+4 పర్మిషన్ తీసుకున్నారు. ఆ పర్మిషన్ జనవరి 2024 కి ముగిసింది. దీనిపై పలువురు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో పత్రికల్లో కూడా ప్రచురించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఏసిపి వారిని రెండు రోజులు పనులు నిలిపివేయించారు. యజమాని వచ్చి ముడుపులు అందజేయడంతో తిరిగి అతను పనులు ప్రారంభించసాగాడు. ఈ విషయం పై పదే పదే పత్రికల్లో రావడంతో అతని పర్మిషన్ కు దరఖాస్తు పెట్టుకోవాలని సూచించినట్లు సమాచారం. ఈ భవనం విషయంలో జిహెచ్ఎంసికి రావాల్సిన దాదావు 20 లక్షల రూపాయలు ఏసిపి సంపత్ గండి కొడుతున్నాడని తోటి అధికారులు గుసగుసలాడుతున్నారు. సర్కిల్ 18లో ఒకొక్క బిల్డర్ రెండు ఫ్లోర్ల పర్మిషన్ తీసుకొని నాలుగు ఫ్లోర్లు కడుతుంటారు. అంతేకాకుండా రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ గా నిర్మాణం చేపడుతుంటారు. అలాంటి వారిని ఇద్దరు మున్సిలు, ఏసిపి ఇలా అక్రమ నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని బెదిరిస్తూ వారి భవనం దగ్గర ఉన్న పనిముట్లను జిహెచ్ఎంసి సిబ్బందితో ఆఫీస్ కు తెప్పిస్తారు. ఆ తర్వాత ఇద్దరు మున్సిలు యజమానితో సంప్రదింపులు జరిపి మ్యామ్యాలు వసూలు చేసి ఏసిపి కి ఇచ్చి వారు కొంత తీసుకొని పనులు ప్రారంభిస్తున్నట్లు సమాచారం.

## వీధి దీపాల నిర్వహణలో అశ్రద్ధ వద్దు

**మొదటి పేజి తరువాయి :**మరమ్మతులు చేసి చీకటి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన ప్రకారంగా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ఆదేశించారు. అగ్రిమెంట్ ప్రకారం అన్ని సమకూర్చుకోవాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని అన్నారు. బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద భక్తులకు ఇబ్బంది లేకుండా అదనవు వీధి దీపాలు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ ఎస్ ఎల్ ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్ ఎలక్ట్రిసిటీ సత్యనారాయణ, ఈ ఈ మమత, ఇన్చార్జి యస్ ఈ సంతోష్ ,ఎఈ దివ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపే గోల్కొండ బోనాలు

**మొదటి పేజి తరువాయి :**ఉత్సవాలు శాంతియుతంగా జరిగేలా పీస్ క మిటీ సభ్యులు తమ వారికి పూర్తిగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, విశ్వజిత్ ప్రసాద్,డి.సి.పి. ఉదయ్‌కుమార్‌రెడ్డి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్,గోల్కొండ తహసిల్దార్ దండు అహల్య,గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్, దేవాదాయ శాఖ ఈ.ఓ.,వివిధ శాఖల అధికారులు,జాతర ఉత్సవ కమిటీ ప్రతినిధులు,పీస్ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు త్వరలోనే పరిష్కారం చేస్తా

**మొదటి పేజి తరువాయి :**ఇబ్బంది కలిగిస్తున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి తెలియజేశారు. కాలనిలో రోడ్స్, కరంట్ స్తంబాలు , మహిళా భవనం , ముఖ్యంగా త్రాగు నీటి సమస్య వున్నదని ఎమ్మెల్యేకు తెలిపారు . సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తాను అని సబితమ్మ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ 5 డిప్యూటీ కమిషనర్ సుజాత , శానిటేషన్ ఇంచార్జ్ నీలిమ , మహేశ్వరం నియోజకవర్గ మాజీ యూత్ వింగ్ అధ్యక్షులు లోకసాని కొండల్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్ ధర్పల్లి అశోక్ ,డివిజన్ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకి రెడ్డి,డివిజన్ మాజీ అధ్యక్షులు ఆకుల అరవింద్ కుమార్,కేశవ రెడ్డి, కాలనీ వాసులు సాలమ్మ , బాల్ రాజ్ గౌడ్ , రమేష్ గౌడ్ , కిషోర్ ,శ్యామల , శ్రీనివాస్ ,గోవర్ధన్ రెడ్డి ,ప్రత్యుష్ , రాజు , సునీల్ యాదవ్ , పోలె అరవింద్ , కట్ట ప్రవీణ్ , రిషి , తదితరులు పాల్గొన్నారు .

## ఉద్రిక్తంగా మారిన నిరుద్యోగుల టీజీపీఎస్సీ ముట్టడి

- న్యాయమైన నిరుద్యోగుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలి
- గ్రూప్ 2 లో 2 వేలు, గ్రూప్ 3 లో 3 వేల పోస్టులు కలపాలి
- గ్రూప్ 1 లో 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్‌కు ఎంపిక చేయాలి
- 25 వేల మెగా డీఎస్సీ నిర్వహించాలి
- బీసీ జనసభ అధ్యక్షులు రాజారాం యాదవ్ అరెస్ట్
- గోషా మహల్ స్టేడియంకు తరలింపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : న్యాయమైన నిరుద్యోగుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలని బీసీ జనసభ అధ్యక్షులు, విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య గౌరవ అధ్యక్షులు డి. రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం నిరుద్యోగుల ముట్టడి పిలువు మేరకు టీజీపీఎస్సీకి వచ్చిన రాజారాం యాదవ్, ఇతర నేతలను అరెస్ట్ చేసి గోషామహల్ స్టేడియంకు తరలించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మీడియాతో మాట్లాడుదారు. నిరుద్యోగులను రెచ్చగొట్టి, వారి ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చాక.. నిండా ముంచారని ఆరోపించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అత్యంత హేయంగా ఉందని విమర్శించారు. పోలీసులను పెట్టి విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. గత కొంతకాలంగా నిరుద్యోగులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వంలో చలనం రాలేదని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు విద్యార్థులతో కనీసం మాట్లాడే ప్రయత్నం కూడా చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య రక్షకుడినని చెప్పుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణలో ఇంత పెద్ద ఎత్తున విద్యార్థులు నిరసన తెలువుతున్నా ఎందుకు మాట్లాడటం లేదని రాజారాం యాదవ్ ప్రశ్నించారు. ఇప్పటికైనా నిరుద్యోగ యువతీ యువకులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే దాకా నిరుద్యోగుల పక్షాన బీసీ జన సభ పోరాటం చేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా..గ్రూప్-2లో 2వేల ఉద్యోగాలు, గ్రూప్-3లో 3 వేల ఉద్యోగాలను కలపాలని అన్నారు. అలాగే గ్రూప్-1లో 1: 100 నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్ కు ఎంపిక చేయడంతోపాటు మెగా డిఎస్సీ ద్వారా 25 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య అధ్యక్షుడు కొంపెల్లి రాజు, హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, యువజన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ సభ్యుడు నరహరి తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అరుణ జ్యోతి అనే పేద వైద్య విద్యార్థినికి ఇస్నాపూర్ మహేశ్వర్ మెడికల్ కాలేజ్ ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్నా విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవి నాయక్ తెలిపారు. విద్యుత్ శాఖలో పని చేసే ఏఈ జి . లక్ష్మి తన వుట్టిన రోజు సందర్భంగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి కుటుంబ సభ్యులు లక్ష్మికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ వైద్య విద్యార్థిని అరుణ జ్యోతి ఎంబిబిఎస్ పూర్తి అయిన తర్వాత పేద ప్రజలకి వైద్య సదుపాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కుల్లాయి నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్వాల్‌లో సబ్ రిజిస్ట్రాటర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

### దా. అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు..



ఆల్వాల్, మేజర్ న్యూస్ : పత్రం.వల్లబ్ నగర్ లో ఉన్న సబ్ రిజిస్టర్ కార్యాలయం తక్షణమే అల్వాల్ మండలం కేంద్రానికి తరలించాలని డా.. బాబా సాహెబ్ అంబేద్కర్ కు విజ్ఞాపన పత్రం అందజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు. ఐ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి హాజరైనారు. ముందుగా అంబేద్కర్ నగర్ లో ఉన్న, మహానీయుల అంబేద్కర్, పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఆయన చిత్రపటానికి విజ్ఞాపన పత్రం అందజేస్తూ కనీసం మీరైనా అధికారులకు తరలించే విధానం నచ్చ చెప్పాలని ఆయనను వేడుకున్నారు. మేడ్చల్ జిల్లాలో ప్రతి మండలం నకు ఒక్కొక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉందని, అల్వాల్ లో మాత్రం ఎక్కడో 10, 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న వల్లబ్ నగర్ లో ఉన్న కార్యాలయమునకు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నదని ఇట్టి పరిస్థితి అర్థం చేసుకొని తరలించే ప్రయత్నం చేయాలని వారు వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశం ,సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్ ,ఉడుత నవీన్, ప్రదీప్, ఆనంద్,అజయ్ రెడ్డి, పర్వతాలు, గణేష్ ,శ్రీనివాస్, మోయి సుజాత కరుణశ్రీ, పద్మిని ,సుదర్శ ని ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియులను ఆకట్టుకునే 'బంగారు బొమ్మ'

## – మెస్మరైజింగ్ విజువల్స్, ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో..



హైదరాబాద్, 5 జూలై 2024: 'బంగారు బొమ్మ' సంగీత ప్రపంచంలో ఒక పెను సంచలనం. ఇండిపెండెంట్ ఆల్బమ్‌లు ఎన్నో వచ్చి ఉండవచ్చు, కానీ ఇందులో ఉన్న విజువల్స్ థ్రిల్లింగ్ గా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణీత్ నేకూరి నిర్మించిన ఈ ఆల్బమ్‌ను ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ నేడు మణికొండ లో రిలీజ్ చేశారు. ఎంసీ హరి, ప్రోజాక్ ఈ ఆల్బమ్‌లో నటించారు, స్క్రిప్ట్ అందించారు. పాడారు కూడా. కంపోజిషన్ వేదం వంశీ. మెస్మరైజింగ్ విజువల్స్, ప్రత్యేకమైన కాన్సెప్ట్‌తో ఇది ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ ఇండిపెండెంట్ ఆల్బమ్‌లను సంగీత ప్రియులు ఆదరిస్తున్నారని చెప్పారు. 'బంగారు బొమ్మ' విజువల్స్, కాన్సెప్ట్ కళ్లు చెదిరేలా, మనస్సుకు హత్తుకునేలా ఉన్నాయన్నారు. ఇది తప్పకుండా సంగీత ప్రియుల హృదయాలను కొల్లగొడుతుందని చెప్పారు. ఈ ఆల్బమ్ గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆల్బమ్ నిర్మాత, డాక్టర్ ప్రణీత్ నేకూరి (అమెరికా) మాట్లాడుతూ ఈ పాట సంగీత ప్రపంచంలో కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు చేపట్టనున్నామని తెలిపారు. సంగీత ప్రపంచంలో కొత్త శకానికి ఇది వేదిక కానుందన్నారు. బంగారు బొమ్మ ఆల్బమ్ న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్‌లో ఈ వారాంతంలో ప్రదర్శించనున్నామని పేర్కొన్నారు. డాక్టర్ ప్రణీత్ నేకూరి భారతీయ కళాకారులు అయిన దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేజే ఏసుదాస్, గీతా మాధురి, శ్రేయా ఘోషల్, శ్రీరామ చంద్ర,యాజిన్ నజీర్, వేదాల హేమచంద్ర, శిల్ప, నవాబ్ గ్యాంగ్, ఎంసీ హరి, వూటంగ్ క్లాన్, లిల్ రెల్లో, ఎంసీ ఫెర్గ తదితరులతో అసోసియేట్ అయ్యారు. లిల్ క్లీన్,బిజ్జీ, రోనీ ఫ్లెక్స్, బోఫ్ తదితర ప్రఖ్యాత యూరోపియన్ కళాకారులతో కూడా భాగమయ్యారు.

**సీఈవో ప్రణీత్ నేకూరి గురించి ...** క్రిస్టోలైట్ అసోసియేట్స్ ఇండియా, క్రిస్టోలైట్ మీడియా క్రియేషన్స్ కు ప్రణీత్ నెకూరి సీఈవో.. ఈయన వైద్యులు, పెట్టుబడి దారుడు, మూవీస్, మ్యూజిక్ నిర్మాత కూడా. మానవతావాది. భారతదేశంలోని హైదరాబాద్ స్వస్థలం. వైద్యం, వినోదం, దాతృత్వంతో ముందుకు సాగుతున్నారు. అంకితభావం, విశ్వాసానికి ప్రతీక ఆయన. స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్, యేల్ అనేక ఇతర యూరోపియన్, యునైటెడ్ స్టేట్స్ సహా చారిత్రక విశ్వవిద్యాలయాల ద్వారా విద్యను అభ్యసించారు. ఆయన బహుభాషా కోవిదుడు. వివిధ భాషలపై తనకున్న జ్ఞానం అపారం. ఆయన తండ్రి ప్రసాద్ నేకూరి ప్రసిద్ధ నిర్మాత. తండ్రి ప్రభావం ఎంతగానో ఉంది. ఆయన మంత్రం 'మీరు గెలుపొందే వరకు మీ కథను ఎవరూ పట్టించుకోరు', కాబట్టి గెలవండి అని చెప్తూ ఉంటారు. మనం ఈ విశ్వంలో ఒక భాగం. దయ, ప్రేమతో జీవించాలన్నది ఆయన తత్వం.

# పాలస్తీనాకు సంఘీభావంగా ఇందిరా పార్క్ వద్ద నిరసన

### – సంబంధిత గోడ పోస్టర్ ఆవిష్కరణ
### – అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాలస్తీనాలోని గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న ఏకపక్ష భీకర దాడులకు నిరసనగా అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం, తెలంగాణ రాష్ట్ర సంఘం ఇందిరాపార్క్ వద్ద ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎఐపిఎస్ఓ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్ తెలిపారు. ఈ నిరసర కార్యక్రమం జయప్రదం చేయాలని ముద్రించిన వాల్ పోస్టర్ ను శుక్రవారం హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్ ఏఐపిఎస్ఓ రాష్ట్ర కార్యాలయంలో ఎఐపిఎస్ఓ జాతీయ అధ్యక్షవర్గ సభ్యులు డాక్టర్ దిడ్డి. సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. ప్రపంచం ఇజ్రాయెల్పై ఒత్తిడి చేయకపోతే, గాజాపై యుద్ధం, పాలస్తీనియన్ల పై అణచివేత కొనసాగుతూనే ఉంటుందని, పౌర మరణాలు మరియు విధ్వంసం మితిమీరిపోతాయని ఆందోళన వ్యక్తం చేసారు. పాలస్తీనా లో శాంతి నెలకొల్పడానికి ప్రపంచ దేశాలు, పౌర సంఘాలు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐపిఎస్ఓ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామరాజు, జెకె శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంనారాయణ, రంగారెడ్డి జిల్లా సమన్వయ ప్రధాన కార్యదర్శి పొలగాని రవికిషోర్, నేతలుమాజిద్, సోహెల్, యమున గౌడ్, జావెద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎఐపిఎస్ఓ సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు రఘుపాల్ పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, శాంతి కాముకులు పాల్గొనే నిరసన కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమయ్యే మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుందని వారు తెలిపారు.

# దోమల వ్యాప్తి నివారణకు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం

### కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు పెద్ద ఎత్తున దోమల నివారణ కార్యక్రమాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి వ్యాప్తంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులు పూర్తి స్థాయిలో అరికట్టడంలో ఎంటమాలజి కీలక పాత్ర పోషిస్తుంది. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు దోమల నివారణకు శుక్రవారం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు పలు పాఠశాలలో నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో దోమలు వృద్ధి చెందకుండా ముఖ్యంగా అన్ని పాఠశాలలో ప్రతి శుక్రవారం రోజు ప్రార్థన సమయంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం ఫ్రైడే అనే నినాదంతో నగరంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రార్థన సమయంలో దోమల నివారణ పై అవగాహన, ఆరోగ్య సదస్సు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రతి ఒక్క ఎంటమాలజీ కార్మికులు ఇంటింటికి తిరిగి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించి ఇంటి సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ అవగాహన, ఆరోగ్య సదస్సులకు గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, గౌరవ మేయర్, డిప్యూటీ మేయర్ లను, ఎమ్మెల్సీలను, కార్పొరేటర్ లను, ప్రజా ప్రతినిధులను, విఐపిలను, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళా సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. ఈ రోజు ఆరు జోన్ల పరిధిలో 150 డివిజన్లలో 150 పాఠశాలలో సుమారు 30 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధులు, ఏ విధంగా అరికట్టాలి అనే అంశంపై ఆయా డివిజన్ ల అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వారి సమక్షంలో స్టాల్స్ ఏర్పాటు చేసి దోమ గుడ్డు, లార్వా దశ నుంచి పెద్ద దోమ గా ఎలా మారుతుంది సెల్ ఫోన్ లో వీడియోల ద్వారా ఫ్లిప్ బుక్ ల ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని చీఫ్ ఎంటమాలజి డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.



## వినతి

బెంగాల్ లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై నగరానికి చెందిన పలువురు మహిళాసంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రహోంశాఖ ఈ దుర్ఘటనలపూ తీవ్రంగా చర్యలు తీసుకోవాలని కోరారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# బొగ్గులకుంట జలమండలి కార్యాలయంలో కార్పొరేటర్ నిరసన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డివిజన్లోని సేవరేజ్ మరియు కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గన్ఫౌండ్రి కార్పోరేటర్ డాక్టర్ సురేఖ, బిజెపి నాయకులు భీశ్వ ఓం ప్రకాష్ లు బొగ్గులకుంట జలమండలి కార్యాలయంలో నిరసన తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిజిఎం దిలీప్ కుమార్, మేనేజర్ మధుసూదనా చారీలను సమస్యలపై ప్రశ్నించారు. గత కొంతకాలంగా నర్సరీ బాయ్, బొగ్గులకుంట బాట రోడ్డు లోని డ్రైనేజీ సమస్య దాని ద్వారా కలుగుతున్న కలుషిత నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యపై స్పందించిన డిప్యూటీ మేనేజర్ కార్పొరేటర్ ఫిర్యాదు మేరకు వెంటనే వాహనాలను తెప్పించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించే పనులను ప్రారంభించారు . ఈ సమస్యలు తన దృష్టికి ఆలస్యంగా వచ్చాయని ఆయన అన్నారు. రెండు రోజుల్లో డ్రైనేజ్, కలుషిత నీటి సమస్యను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. దీంతో కార్పొరేటర్ డివిజన్లో సమస్యలు తిరిగి పునరావృతం అయితే నిరసన తీవ్ర స్థాయిలో ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ,బస్తీ వాసులు పాల్గొన్నారు.

### శ్రీ వారాహి దేవి నవరాత్రులకు అలంకరించబడిన ప్రత్యంగిరా దేవి ఆలయం...

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : ఆర్కే పురం లోని కుర్తాళం పీఠం ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరంలో పీఠాధిపరులు జగద్గురువులు, శ్రీ సిద్ధేశ్వరానంద భారతి మహాస్వామి వారి ఆశీస్సులతో, శ్రీ వారాహి దేవి నవరాత్రులు 6 జూలై నుండి 14 జులై వరకు జరుగుతాయని ఆలయ సెక్రెటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ నవరాత్రులలో 9 రోజులు ప్రతిరోజు ఉదయం 6.30 ని. లకు విశేష అభిషేకము, 10.30 లకు మహిళలచే కుంకుమార్చన, సా. 5.30 విశేష హోమము, సా. 6.00 విశేష అర్చనలు ,పారాయణులు, రా. 7.30 లకు మహా నక్షత్ర హారతుల సేవ జరుగుతాయని తెలిపారు. శ్రీ వారాహి దేవి గుప్త నవరాత్రులలో భక్తులందరూ అమ్మవారిని దర్శించుకోగలరని విజ్ఞప్తి చేశారు...

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S.no. 415 of 2024
Between:
Kasadi Ashwini & Others
... Plaintiffs
AND
1. The Tahsildhar, Abdullapurmet Mandal, Ranga Reddy District
2. All concerned ... Defendants
NOTICE
To
1. All concerned ... Defendant no.2

Please take notice that, the Plaintiffs filed the above suit against you for declaration of Plaintiffs as legal heirs of Late Potharaj Srinivas and the same is posted on 08.07.2024. That the general public who ever may concerned can appear before the above said Hon'ble Court on 08.07.2024 at 10.30 AM with objections if any in support of your claim or else the Hon'ble Court will proceed for granting legal heirs certificate in favour of the Plaintiffs.
// BY ORDER OF THE COURT /1
Date : 05.07.2024
J. SATYANARAYANA
D. SHAM SUNDER & I. SRINIVAS
Advocates
Office at H no.10-456/2, PVN Colony, Malkajgiri, Hyderabad — 500 047
Coll no. 8985803501, 8555998931

# ట్రాఫిక్ నియమాలను పాటించండి -ప్రమాదాలు నివారించండి


## • హోప్ హాస్పిటల్ వైద్య సిబ్బందికి అవగాహన • టిటిఐ బేగంపేట, ఏసీపి. జి. శంకర్ రాజు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో బషీర్బాగ్, ఆదర్శ నగర్ లోని హోప్ హాస్పిటల్ వైద్య సిబ్బంధికి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీబీ జి శంకర్ రాజు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనీ కోరారు. సిగ్నల్ పడ్డప్పుడు ఆగే ఓపిక కూడా కొందరు వాహనదారులకు లేకుండా పోతుండటం బాధాకరమన్నారు. వెళ్లాలనే ఆత్రమే ఇలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలి. హైదరాబాద్ పోలీసు పరిధిలో 2023 లో 65,413 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే రూ. 5000 వరకు జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారనీ పేర్కొన్నారు. 2023 సంవత్సరంలో 6173 మంది, 2024 సంవత్సరంలో 3300 మంది డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి టి. టి. ఐ బేగంపేట్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందనీ చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని గుర్తు చేశారు. వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణం చేయునప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలనీ అన్నారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరమేననీఅన్నారు. ఈ సందర్భంగా వైద్యులకు కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 100 మంది వైద్య సిబ్బంది, హాస్పిటల్ ఎండి మదన్మోహన్, వైస్ ప్రెసిడెంట్ భవాని, ఇతర ట్రాఫిక్ సిబ్బంధి పాల్గొన్నారు.

# అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదిన పూరి శ్రీజగన్నాథస్వామి రథోత్సవ వేడుకలు

## • ఎన్టీఆర్ స్టేడియంలో రథయాత్ర ప్రారంభానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి
## • రథోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం-కౌన్సిల్ మెంబర్ వేదాంత చైతన్య దాస్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఇస్కాన్ అబిడ్స్ టెంపుల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదిన ఉదయం 11.30 గంటలకు ఇందిరా పార్కులోని ఎన్టీఆర్ స్టేడియంనుంచి శ్రీజగన్నాథస్వామి రథోత్సవ వేడుకలను ఈసారికూడ కనివిని ఏరుగనిరీతిలో భారీ ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని హైదరాబాద్ టెంపుల్ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు వేదాంత చైతన్య దాస్,కన్వీనర్ వరద కృష్ణ దాస్, కార్యదర్శి,జనరల్ మేనేజర్ శంభు వైష్ణవ దాస్ ప్రభులు తెలిపారు. శుక్రవారం అబిడ్స్‌లోని ఇస్కాన్ టెంపుల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని రథోత్సవ వేడుకల యాత్ర ఏర్పాట్లకు సంబంధించి పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథోత్సవ వేడుకల్లో జంట నగరానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి,యాత్రలో పాల్గొని కార్యక్రమానికి మరింత వన్నే తీసుకురావాలని వారు చెప్పారు. ఈసారి జగన్నాథ రథోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి విచ్చేసి,జెండా ఊపి యాత్రను ప్రారంభించి ఆ తర్వాత ముగ్గురికి శ్రీమద్ భాగవత్ సెట్ పుస్తకాలను అందజేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ఏడాది 500 సెట్ శ్రీమద్ భాగవత్ పుస్తకాలను యాదాద్రిలోని ఆలయ పూజారు లకు, సమీపంలోని చిన్న గ్రామాల్లోగల ఆలయ పూజారులకు అందజేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. సనాతన ధర్మం మందిరాలచుట్టూ ఉంటు ందని,ఆలయాలవద్ద సనాతన ధర్మం గురించి తగిన అవగాహన చేయరని, ప్రవచనాలకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. సనాతన ధర్మానికి ప్రధానమైనది శ్రీమద్ భాగవత్ అని వారు చెప్పారు. ఈసారి 108 శ్రీమద్ భాగవతం సెట్‌లను పంపిణీ చేస్తున్నట్లు ఆరు తెలిపారు. శ్రీజగన్నాథ్ రథయాత్ర ఆదివారం ఉదయం ఎన్టీఆర్ స్టేడియంనుంచి 11.30 గంటలకు సుమారు 50వేల మంది భక్తులతో అక్కడినుంచి ప్రారంభం అయి, ఈ యాత్ర చిక్కడపల్లి, నారాయణగూడ, వై.ఎం.సి.ఏ. ,హిమాయ త్‌నగర్, క్రాస్ రోడ్డు,లిబర్టీలోని టి.టి.డి. కళ్యాణ మండపం చౌరస్తా,బషీర్‌బాగ్ చౌరస్తా,అబిడ్స్ చర్మాస్,జి.పి.ఓ. చౌరస్తా,మెజ ంజాహి మార్కెట్ చౌరస్తా,గాంధీభవన్‌నుంచి బయలుదేరుతూ సాయంత్రం 6.00 గంటలకు నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో యాత్ర ముగుస్తుందని వారు పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రథోత్సవ పండుగ వాతావరణంతో,అధ్యాత్మిక శోభతో కళకళలాడు తుందని, ఈ వేడుకల్లో చిన్నారులచే భజనలు,భక్తి కీర్తనలు,ఉపన్యాసాలు, సంగీత కచేరి కార్యక్రమాలు,నాటక ప్రదర్శన,కోలాటలు,రంగోళి,చిన్నారులచే ఫ్యాన్సీ డ్రెస్సింగ్ పోటీలు అనంతరం మహా హారతి కార్యక్రమం అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని వారు పేర్కొన్నారు. శ్రీజగన్నాథ్ రథోత్సవ వేడుకల్లో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి యాత్రలో పాల్గొంటే ఎంతో బాగుంటుందని,రథోత్సవ వేడుకలు భారతీయ సంస్కృతి, సాంప్రదా యంకు ఎంతో వన్నే తీసుకురావడమేగాక, సనాతన ధర్మంకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. 500 సంవత్సరాల క్రితం మహాప్రతాపుడు అనే రాజు పూరిలోని శ్రీజగన్నాథ రథోత్సవ వేడుకల్లో స్వయంగా పాల్గొని రథం బయలుదేరే మార్గం రోడ్డు ఊడ్చి,యాత్రకు బ్రహ్మరథం పట్టేవారని, ఈసారిమాత్రం మొట్ట మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఈ యాత్రలో పాల్గొని రథోత్సవ వేడుకల యాత్రను స్వయంగా ప్రారంభి స్తున్నట్లు,రథోత్సవ వేడుకల్లో తొక్కిసలాటవంటి సంఘటనలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా నగర పోలీసు కమీషనర్ సహాయంతో, భారీగా పోలీసు బలగాలనుకూడ మోహరించి, యాత్ర సాఫీగా కొనసాగేందుకు తగిన సహకా రం అందిస్తున్నారని, ఆబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ తరపునకూడ తాము ప్రత్యేకంగా బల్‌దేవ్ సేనానుకూడ ఏర్పాటుచేసి,వారికి వాలంటీర్ల బాధ్యతలను అప్పగిం చామని,వారుకూడా యాత్రలో పాల్గొనే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగ కుండా పూర్తి దృష్టిని కేంద్రీకరించి, తగిన విధులను నిర్వహిస్తారని వారు చెప్పా రు. శ్రీజగన్నాథ్ రథోత్సవ వేడుకల్లో జంట నగరానికి చెందిన భక్తులు భారీగా తరలివచ్చి,యాత్రలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఘనంగా రావూరి భరద్వాజ జయంతి వేడుకలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వీవీ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కార గ్రహీత డా.,రావూరి భరద్వాజ జయంతి సభ త్యాగరాయగానసభలో ఘనంగా జరిగింది.తెలుగు విశ్వవిద్యాలం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్‌కు భరద్వాజ పురస్కారం(రూ.10వేల నగదు), గాయని డి.సురేఖామూర్తికి రావూరి కాంతమ్మ పురస్కారం (రూ.5000 నగదు)ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా ఏపీ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధానకార్యదర్శి డా.జే.చెన్నయ్య, చరిత్రపరిశోధకుడు డా.ఈమని శివనాగిరెడ్డి, , డా.రావూరి భరద్వాజ,రావూరి కాంతమ్మ ట్రస్టు అధ్యక్షులు రావూరి వేంకట కోటేశ్వరావు అతిథులుగా హాజరయ్యారు.శ్రీశ్యామగా యత్రిమ్యూజిక్అకాడమీ చిల్లా శివపార్వతి ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం, బేబి శేష బట్టార్ ఆరోహి, శరణ్యలచే నృత్యవిభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావూరి సాహితీసేవలను వక్తలు గుర్తుచేసుకున్నారు. పురస్కార గ్రహీతల కీర్తిని వివరించారు.

# డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ లోని సింగరేణి వాంబే కోట్రస్ మరియు ఎస్ ఎన్ రెడ్డి కాలనీలలో స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి పర్యటించారు. సింగరేణి బొంబాయి కోటర్స్ మరియు ఎస్ ఎన్ రెడ్డి కాలనీవాసులు డ్రైనేజ్ ఓవర్ ఫ్లో సమస్య గురించి స్వయంగా ప్రజల కార్పొరేటర్ కి తెలియజేయడం జరిగింది.వెంటనే స్పందించిన కార్పొరేటర్ వాటర్ వర్క్స డిపార్ట్మెంట్ వారితో కాలనీలలో పరిశీలించారు. డ్రైనేజ్ సమస్యను పరిశీలించాలని డిప్యూటీ జనరల్ మేనేజర్ సరిత మరియు మేనేజర్ రామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి,కాలనీ కమిటీ సభ్యులు వాటర్ వర్క్స సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# నోటు పుస్తకాల పంపిణీ



శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి ఆధ్వర్యంలో న్యూనల్లకుంటప్రభుత్వపాఠశాల పదవ తరగతి విద్యార్థులకు నోటుపుస్తకాలను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి, రమణ, గాయత్రి, లలిత జొన్నలగడ్డ ,శివాజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్ న్యూస్**

# ఏఐవైఎఫ్ నేతల ముందస్తు అక్రమ పోలీసు అరెస్టులను ఖండించండి

### నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే : ఏఐ వైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్,




హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: బొగ్గు గనుల వేలం పాటను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, శుక్రవారం తలపెట్టిన కమ్యూనిస్టు పార్టీల మహా ధర్నాను జరగనివ్వకుండా, నిరుద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంను వ్యతిరేకిస్తున్నందుకు రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారత యువజన సమాఖ్య, వామపక్ష యువజన, విద్యార్థి సంఘ నేతలను అర్ధరాత్రి నుంచి ఇళ్లలోకి చొరబడి అక్రమంగా ముందస్తు అరెస్టులను ఖండిస్తూ,ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని వై జంక్షన్ కూడలి వద్ద ఇంటెలిజెన్స్, పోలీసుల నిర్లక్ష్య తీరును నిరసిస్తూ ప్లకార్డులు చేతబూని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ,రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ కుంటుపడిందని, ఇతర కార్యక్రమాలను తమ సంఘానికి ఆపాదిస్తూ ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఈ తరహా అక్రమ అరెస్టులు జరిగాయని,మరల అదే స్థాయిలో ఇప్పుడు అరెస్టులు ఎందుకు జరుగుతున్నాయో అర్థం కావడంలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ నేతలను కరీంనగర్, సిద్దిపేట, అసిఫాబాద్, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, సూర్యాపేట తదితర జిల్లాలలో అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ చేసిన నేతలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1, 2, 3, పోటీ పరీక్ష అభ్యర్థుల డిమాండ్లను పరిశీలించాలని, డీఎస్సీ పరీక్ష గడువును 45 రోజులకు పొడిగించాలని, జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి ఆర్. బాలకృాష్ణ, నెర్లకంటి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనీల్ కుమార్, శివ శంకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బోలె బాబాపై చర్యలు తీసుకోవాలి

- మృతులకు 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి • ప్రాజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః121 మంది అమాయక ప్రజల మృతికి కారణమైన బోలె బాబాపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బాబాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున 25 లక్షల ఎక్స్ గ్రేషియా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. గాయాలపాలైన వారికి పూర్తిగా గాయాలు తగ్గే వరకు ప్రభుత్వమే ఉచిత వైద్య చికిత్స అందించాలన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన సంఘటనలు తిరిగి దేశంలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించే బాబాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రమాదానికి కారణమైన బోలే బాబాను అరెస్టు చేయాలని అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

## వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియంలో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా ప్రారంభం

- ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు, అందమైన హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులు - చేనేత వస్త్రాలను ఆదరించాలన్న ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం గణేష్ టెంపుల్ - రైతు బజార్ రోడ్డులో ఉన్న హుడా ఓపెన్ ఆడిటోరియంలో నూతనంగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ప్రారంభమయింది. ఈ మేళాలో సరికొత్త చేనేత వస్త్రాలు, బ్రాండెడ్ దుస్తులు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు వస్త్ర ప్రియులను ఆకట్టుకునే విధంగా, వస్త్ర ప్రియుల అభిరుచులకు అనుగుణంగా ఏర్పాటు చేశామని ఎగ్జిబిషన్ చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. నాణ్యమైన చేనేత వస్త్రాలు, డిజైనరీ శారీస్ ఉత్పత్త దరలకే వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ వస్తువులకు వనస్థలిపురం వాసుల నుంచి మంచి ఆదరణ అందుతుందని వారు ఆకాంక్షించారు. ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్‌బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు వినియోగదారులకు ఉత్పత్తి ధరలకే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని ఈ అవకాశాన్ని వస్త్ర ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆలయాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని, దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ కనకదర్గమ్మ వారి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుడి ప్రాంగణం పరిశీలించి పలు సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## 8న భరత నాట్య ప్రదర్శన



కనకదుర్గ నృత్యవిభావరి 42వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఈనెల 8న సాయంత్రం 5గం.లకు నిర్వహిస్తున్నారు. ప్రొ. భట్టు రమేశ్,పండిట్ అంజిబాబు, ప్రొ. భాగవతుల సేతురామ్,గుదిబండి వెంకటరెడ్డి, లంక లక్ష్మీనారాయణ, డా. మహ్మద్ రఫీ-అతిథులుగా పాల్గొంటున్నారు. శ్రీవల్లిశర్మ, శ్రీధరాచార్య,కే ఎల్ఎన్‌మూర్తి,ప్రకాశ్ -సాంకేతిక సహకారం అందిస్తున్నారు. ఈమేరకు కనకదుర్గ నృత్యవిభావరి వ్యవ స్థాపకులు నిర్మలా ప్రభాకర్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. డా.అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షత వహిస్తారని ఆమె తెలిపారు-
**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## 'వోలేటి' కవిత్వం ఆవిష్కరణ నేడు



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ ఃప్రముఖ సాహితీవేత్త డా.వోలేటి పార్వతీశం రచించిన 'కొన్ని ఊసులు ఇంకొన్ని ఊహలు'-కవితాసంపుటి ఆవిష్కరణసభ నేడు జూలై 6 సాయంత్రం 6గం.లకు రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ సంస్థ నిర్వహిస్తుంది. తెలంగాణప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కేవీ రమణాచారి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డా.ఏనుగు నరసింహారెడ్డి (స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్), నగ్నముని, శైలజామిత్ర, ప్రేమామాన్వి అతిథులుగా పాల్గొంటున్నారు. గాయని సురేఖామూర్తిచే లలిత సంగీత విభావరి నిర్వహిస్తున్నారు. ఈమేరకు 'వోలేటి' ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# సౌజన్యమూర్తికి సత్కారం



సౌజన్యమూర్తి సారిపల్లి కొండలరావు పుట్టిన రోజు వేడుకల సందర్భంగా జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వీవీరాఘవరెడ్డిలు 'సారిపల్లి'ఆత్మీయంగా సత్కరించారు. యువకళావాహిని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.



కాప్రా, మేజర్ న్యూస్. వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఎల్ సాయిబాబా దేవాలయం వద్ద అమావాస్య అన్న ప్రసాద వితరణ నిర్వహించారు అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కు నెల పించను 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రామిని తిరుమలేశ్ గుప్త కార్యనిర్వాహక కార్యదర్శి గంపా కృష్ణ గుప్తా ఉపాధ్యక్షులు చెన్న చక్రపాణి గుప్త తాటి శ్రీనివాస్ గుప్త,నాగేశ్వర్ రావు గుప్త నంగునూరి అశోక్ గుప్త కార్యదర్శులు చందా సంతోష్ గుప్త బాచిల్లి నవీన్ గుప్త కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్త ఉప్పల ఆంజనేయులు గుప్త రాయికంటి వేణు గుప్త సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్త భగవాన్ గుప్త రాయికంటి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులు, ఎంఆర్పీఎస్ మహా ధర్నా



కొంపల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంల ముందు వికలాంగులు, ఎంఆర్పీఎస్ లు శుక్రవారం మహా ధర్నా నిర్వహించారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు వినయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగుల పెన్షన్ 6000 లకు అదేవిధంగా వృద్ధుల వితంతువులకు 4000 పింఛన్ ఇస్తామని వాగ్దానం చేసింది. వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ శాంతాబాయి, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ, సిలివేరు శ్రీనివాస్ మాదిగ, రాస మల యాదగిరి మాదిగ, ఇసురం రమేష్ మాదిగ, సలోమీ మాదిగ, వెంకటేష్ పెద్ద ఎత్తున వికలాంగులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాట్‌ఫామ్ 65లో రాగి సంగటి నాటు కోడి

## లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్తో వర్షాకాలాన్ని ఆనందించండి



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ను వర్షాకాలం ముంచెత్తడంతో, భారతదేశ అతిపెద్ద రైలు నేపథ్య రెస్టారెంట్ అయిన ప్లాట్ఫామ్ 65, మాన్సూన్ స్పెషల్స్ మెనూని ఆవిష్కరించింది. ఈ మెనూలో మాన్సూన్ స్పెషల్ లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ రాగిసంగటి– నాటుకోడి కూర హైలైట్గా ఉంటాయి. ఇవి ఆరోగ్యం,రుచి సంపూర్ణ సమ్మేళనాన్ని వాగ్దానం చేస్తాయి. ఈ సీజనల్ ఆనందాలను రుచి చూడాలనుకునే వినియోగదారుల కోసం, ఈ వర్షాకాలం అంతా కూడా లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్, రాగి సంగటి–నాటుకోడి కూర ప్లాట్ఫామ్ 65లోని మొత్తం 11బ్రాంచ్లలో ప్రత్యేకంగా అందుబాటు లో ఉంటాయి. తేలికపాటి ఆకలిని చల్లార్చుకోవా లన్నీ లేదా సుష్టుగా భోజనాన్ని ఆస్వాదించాలనుకున్నా, ఈ వంటకాలు మీ మన స్సులపై చెరిగిపోని శాశ్వత ముద్ర వేయడం ఖాయం.ఫ్లాట్ఫామ్ 65లో కార్పోరెట్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ చెఫ్ వీహెచ్ సురేష్ తాజాదనం అందించేలా, వెచ్చదనం కలి గించేలా, రెండింటి సమ్మేళనంగా లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ రాగిసంగటి– నాటుకోడి కూర ను చక్కగా రూపొందించారు. లెమన్ వెజిటబుల్ క్లియర్ సూప్ అనేది సువాసన తో కూడిన 4 కప్పుల వెజి టబుల్ బ్రోత్ ను బాగా మరిగించడంతో మొదలవుతుంది. సన్నగా పొడువు గా కట్ చేసిన 1 తాజా క్యారెట్, 1 చిన్న బెల్ పెప్పర్ (క్యాప్సికమ్), ఇ కప్పు తరిగిన పచ్చి బఠానీలు, 2 వెల్లుల్లి రెబ్బలు, 2 టేబుల్ స్పూన్ల నిమ్మరసం, ఇ కప్పు సన్నగా తరిగిన క్యాబేజీలను జోడించి, సిమ్ లో బాగా ఉడికిస్తారు. ఆ తరువాత సూప్ రుచిగా ఉండేందుకు ఉప్పు, మిరియాలు జోడిస్తారు. నాటుకోడి కూరతో కూడిన రాగిసంగటి అనేది సంప్రదాయ కోడి కూరతో కూడిన రాగి (ఫింగర్ మిల్లెట్) అన్నం సరైన మిశ్రమంతో రూపొందించబడిన జావ వంటి వంటకం. ఈ సంప్రదాయ వంటకం 1 కప్పు రాగి, 1 కప్పు బియ్యాన్ని విడిగా నానబెట్టి, తర్వాత వాటిని కాస్తంత కచ్చపచ్చగా గ్రైండ్ చేసుకోవడం తో ప్రారంభమవుతుంది. ఈ మిశ్రమాన్ని కచ్చితమైన నీటి కొలతతో రుచికి ఉప్పు జోడించి తక్కువ వేడితో వండుతారు.ఇది సౌకర్యవంతమైన ఆహారంగా, క్రీమ్ తరహాలో ఉంటుంది. అధిక కాల్షియం,ఐరన్, ఫైబర్ కంటెంట్కు ప్రసిద్ధి చెందిన రాగి వర్షాకాల వాతావరణానికి పూర్తిగా అనువైంది .నాటుకోడి కూర తయారీకి, 500గ్రా. చికెన్ని 1/2 టీస్పూన్ పసువు, 1/2 టేబుల్ స్పూన్ ఎర్ర మిరపకాయ, అల్లం–వెల్లుల్లి పేస్ట్, ఉప్పుతో 30 నిమిషాల పాటు మెరినేట్ చేయాలి. ఉల్లిపాయలు ,మొత్తం మసాలా దినుసులు (బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, లవంగాలు, ఏలకులు, ఫెన్నెల్ సీడ్స్) బంగారు రంగు వచ్చే వరకు వే యించాలి. టమాటలు వేసి,మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. తర్వాత చికెన్, మిగిలిన మసాలా దినుసు లు (1 టీస్పూన్ పసువు, 1 టేబుల్ స్పూన్ ఎర్ర కారం, 1 టేబుల్ స్పూన్ ధనియాల పొడి, 1/2 టీస్పూన్ జీలకర్ర పొడి), ఉప్పు వేయాలి. 5–7 నిమిషాలు ఉడికించాలి. చికెన్ మెత్తబడే వరకు సిమ్ లో ఉంచాలి. కొత్తిమీరతో అలంకరించండి. వర్షాకాలానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన, సంతృప్తికరమైన భోజనం కోసం నాటుకోడి కూరను రాగిసంగటితో వేడిగా వడ్డించండి. ప్లాట్ఫామ్ 65లో కార్పోరెట్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ అయిన చెఫ్ వీహెచ్ సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్లాట్ఫామ్ 65లో, మేం కేవలం భోజన అనుభవాన్ని మాత్రమే కాకుండా సంప్రదాయ రుచులు, సృజనాత్మ కత ద్వారా ప్రయాణాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నాం. వర్షాకాలం ప్రారంభమైనందున, మేం ప్రతి బైట్ తో సంప్రదాయాన్ని రిఫష్ చేస్తూ, ఆహ్లాదకరమైన అనుభవాన్ని సృష్టించాలను కుంటున్నాం, లెమన్ వెజిట బుల్ క్లియర్ సూప్ మరియు రాగిసంగతి–నాటుకోడి కూర మనస్సుకు నచ్చే మరియు పోషకమైన ప్రొఫైల్ తో దక్షిణ భారతదేశ పాక వారసత్వాన్ని, దానితో చేసుకునే వేడుకను ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్లాట్ఫామ్ 65 రెస్టారెంట్ భారతదేశం లోని అతిపెద్ద టాయ్ రైలు–నేపథ్య రెస్టారెంట్. ఇది రెస్టారెంట్ గుండా న డిచే సంతోషకరమైన బొమ్మ రైలుతో ప్రత్యేకమైన భోజన అనుభవాన్ని అందిస్తుంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో 11 శాఖలతో, ప్లాట్ఫామ్ 65 తన వినియోగదారులకు చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించ డానికి కట్టుబడి ఉంది, ఉల్లాసభరితమైన వాతావరణంతో మంచి ఆహారాన్ని అందిస్తోంది

# ఐఎస్ఏ ఆధ్వర్యంలో స్టీల్ ఇన్ఫ్రాబిల్డ్ సమ్మిట్ సదస్సు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టీల్ ఇన్ఫ్రాబిల్డ్ రెండో ఎడిషన్ సదస్సు శుక్రవారం మైండ్స్పేస్ వెస్ట్రన్ హోటల్ లో జరిగింది. ఐఎస్ఏ స్టీల్ ఇన్ఫ్రాబిల్డ్ సమ్మిట్ 2024 తెలుగు రాష్ట్రాలతో పాటు పరిసర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి భారతదేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెలివరీని వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉక్కు నిర్మాణ పద్ధతుల ప్రస్తుత ల్యాండ్స్కేప్,సవాళ్లు, పరిష్కారాలు, పురోగమనాలు, నిర్మాణ మౌలిక సదుపాయాల రంగాలలో ఉక్కు ఆధారిత నిర్మాణాలను మరింత సమగ్రపరచడం వల్ల కలిగే ప్రయోజనాలను ఈ ఒక్కరోజు సదస్సులో చర్చించారు.సదస్సుకు ఉక్కు మంత్రిత్వ శాఖ,వరల్డ్ స్టీల్ అసోసియేషన్ మద్దతు అందిస్తున్నాయి.ప్రభుత్వ ఉక్కు కార్యదర్శి నాగేంద్ర నాథ్ సిన్హా, నవీన్ జిందాల్, ఇండియన్ స్టీల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ (లోక్ సభ) అమరేందు ప్రకాష్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఛైర్మన్, జయంత్ ఆచార్య, జేఎస్డబ్ల్యు స్టీల్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఇతర ప్రముఖులు. ప్రముఖ బిల్డర్లు,ఆర్కిటెక్టు,ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ స్ట్రక్చరల్ కన్సల్టెంట్లు, నిర్మాణ సంస్థలు రైల్వేలు, మెట్రో సిస్టమ్లు,వంతెనలు విమానాశ్రయాలలో ప్రత్యేకత కలిగిన టాప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలతో పాటు భారతీయ ఉక్కు పరిశ్రమకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సదస్సులో భాగంగా ఎకనామికల్, గ్రీన్ అండ్ ఆల్వేస్ ఫాస్టర్, స్టీల్: షేపింగ్ ది ఫ్యూచర్ పేరుతో నాలెడ్జ్ రిపోర్ట్ను విడుదల చేశారు. ఇండియన్ స్టీల్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్, ఎగ్జిక్యూటివ్ హెడ్ మిస్టర్ అలోక్ సహాయ్ మాట్లాడుతూ భారతదేశం లో నిర్మాణం మౌలిక సదుపాయాల కల్పనలో ఉక్కు యొక్క ముఖ్యమైన పాత్ర గురించి చర్చించడానికి ఐఎస్ఏ స్టీల్ ఇన్ఫ్రాబిల్డ్ సమ్మిట్ 2024 ఒక ముఖ్యమైన వేదిక అన్నారు. ఉక్కు: భవిష్యత్తును రూపొందించడం,' స్థిరత్వం, సామర్థ్యం మరియు ఆవిష్కరణల పట్ల తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. మౌలిక సదుపాయాల రంగంలో ఉక్కు వినియోగాన్ని పెంచడానికి వాటాదారుల మధ్య సహకారాన్ని పెంపొందిస్తుందని తాము ఆశిస్తున్నట్లు తెలిపారు. మరింత సమాచారం కోసం, దయచేసి అధికారిక వెబ్సైట్ను సందర్శించండి

# జగన్నాథుని రథయాత్రలో యువత పాల్గొనాలి

## మాత చందన పెంట్యాల పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 7న జరిగే శ్రీ జగన్నాథుని రథయాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని మాత చందన పెంట్యాల పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. యువతలో రాను రాను భగవంతునిపై భక్తి సన్నగిల్లుతుందని అన్నారు. యువతకు దైవభక్తితో పాటు దేశభక్తి కూడా ఉండాలని చెప్పారు. జనరేషన్ లో వస్తున్న మార్పులు యువతను పెడదారి పట్టిస్తున్నాయని ఆవేదన చెందారు. దేవుని యెడల భక్తి తగ్గి పోవడం వలన యువతలో మానసిక ఆందోళనలను కలిగి మనోధైర్యం కోల్పోతున్నారని చెప్పారు. ప్రస్తుత యువత జీవన పోరాటంలో వచ్చే విపత్తులను ఎదుర్కోవాలంటే దైవచింతనే మార్గమని అన్నారు. మనసులోని విపత్తులు తొలగి శాంతంగా ఉండాలంటే భగవంతుని ఎడల మనసును లగ్నం చేయాలన్నారు. కనుక వచ్చే ఆదివారం జరగనున్న శ్రీ జగన్నాథుని రథయాత్రలో యువతి యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణ భగవానుని ఆశీర్వాదములను పొందాలని విజ్ఞప్తి చేశారు.



# చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న పిపిఎస్ మోటర్స్,

### 40,000 ఫోక్స్‌వేగన్ వాహనాలను విక్రయించడం ద్వారా దేశంలో మొట్టమొదటి బహుళ–రాష్ట్ర డీలర్‌గా అవతరించింది



హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతి పెద్ద ఆటోమొబైల్ గ్రూప్లో భాగమైన పిపిఎస్ మోటర్స్, 40,000 ఫోక్స్వేగన్ వాహనాలను విక్రయించటం తో చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశవు మొట్టమొదటి బహుళ–రాష్ట్ర డీలర్గా అవతరించినట్లు వెల్లడించింది. భారతదేశంలో ఫోక్స్వేగన్ కోసం అతిపెద్ద టచ్పాయింట్ల నెట్వర్క్ను పిపిఎస్ మోటర్స్ కలిగి ఉంది,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్,అస్సాం వంటి ఐదు రాష్ట్రాల్లో 33 టచ్పాయింట్లు విస్తరించి ఉన్నాయి. మహమ్మారి తర్వాత ఆటో పరిశ్రమలో మంద గమనం ఉన్నప్పటికీ,పిపిఎస్ మోటర్స్ 33టచ్ పాయింట్లకు విస్తరించి ఫోక్స్వేగన్ యొక్కఅతిపెద్ద నెట్వర్క్ భాగస్వామిగా అవతరించింది. ప్రస్తుతం భారతదేశంలో విక్రయించబడే ప్రతి 10వ ఫోక్స్వేగన్ వాహనం పిపిఎస్ మోటర్స్ ద్వారా విక్రయించబడుతుంది. ఇది మార్కెట్ నాయకత్వాన్ని కస్టమర్ సంతృప్తి పట్లఅసాధారణ మైన నిబద్ధతను నిర్ణయిస్తుంది. పిపిఎస్ మోటర్స్–ఫోక్స్వేగన్ టచ్పాయింట్ల కోసం అత్యధిక గూగుల్ రేటింగ్ 4.8 అసాధారణమైన సేవా నాణ్యత కస్టమర్ సంతృప్తిని ప్రదర్శిస్తుంది. ఈ సందర్భంగా పిపిఎస్ మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ,ఒకటిన్నర దశాబ్దాలకు పైగా ఫోక్స్వేగన్తో మాభాగస్వామ్యం ప్రయాణం ఫలవంతమైన కావడం మాకు ఆనందం గా ఉంది. మా కస్టమర్లు చూపిన నమ్మకం అందించిన మద్దతు కారణంగానే పిపిఎస్ మోటార్స్ 40,000 కార్ల విక్రయాల మైలురాయిని చేరుకోగలిగింది. అందుకు మేము వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. భారతదేశంలో విక్రయించ బడుతున్న ప్రతి 10వ ఫోక్స్వేగన్ పిపిఎస్ మోటర్స్ ద్వారా విక్రయించ బడుతుండ టంతో పాటుగా ఫోక్స్వేగన్ యొక్క అతిపెద్ద భాగస్వామి అయినందుకు మేము గర్విస్తున్నా మని అన్నారు.ఈ విజయంపై, ఫోక్స్వేగన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా మాట్లాడుతూ ,ఈ అద్భుతమైన ఫీట్ సాధించినందుకు మేము పిపిఎస్ మోటార్స్ను అభినందించాలనుకుంటు న్నాం అన్నారు. వారు మా దీర్ఘకాలిక భాగస్వామిగా ఉన్నారు, ఫోక్స్వేగన్కు కీలకమైన మార్కెట్లలో వృద్ధిని పెంచుతున్నారు. మా విస్తరించిన ఫోక్స్వేగన్ కుటుంబానికి అసాధారణమైన కస్టమర్ సంతృప్తిని అందించడం ద్వారా పిపిఎస్ మోటర్స్ మరింతగా వృద్ధిని కొనసాగిస్తుందని మేము విశ్వసిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లోని పిపిఎస్ మోటర్స్ కూకట్పల్లి సిటీ షోరూమ్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రిఫ్లెక్స్ సిల్వర్ కలర్ ఫోక్స్వేగన్ వర్టస్ కంఫర్ట్ లైన్ ను 40,000వ ఫోక్స్వేగన్ కారుగా అందజేశారు. ఫోక్స్వేగన్తో తమ 15+ సంవత్సరాల అనుబంధంలో, పిపిఎస్ మోటర్స్ 15కి పైగా ప్రశంసలు గుర్తింపులను అందుకుంది. 2019, 2020, 2021, 2023కి అత్యధిక సేల్స్ కంట్రిబ్యూషన్ అవార్డును అందించిన ఫోక్స్వేగన్, ఫోకస్ సెగ్మెంట్ 2023లో అత్యుత్తమ పనితీరు తో పాటుగా వరుసగా 3 సంవత్సరాలు (20221, 20221, 20221, ) అత్యుత్తమ ఎక్స్ఛేంజ్ సేల్స్ పెనెట్రేషన్ టైగన్, టిగువాన్లకు అత్యధిక విక్రయాల అవార్డులు వంటివి పిపిఎస్ మోటర్స్ అందుకున్న ఇతర గుర్తింపులలో ఉన్నాయి.

# 'సారిపల్లి'కి సత్కారం



రవీంద్రభారతిలో సాంస్కృతిక బంధు సారిపల్లికొండలరావు ' సహస్ర పూర్ణచంద్రదర్శన మహోత్సవం' కార్యక్రమంలో ప్రముఖ సమాజసేవకుడు, గాయకుడు ఇందారం సంజయ్ భరద్వాజ్ తో పాటు త్యాగరాజు,జాన్ ఎడ్వర్డ్ లు సారిపల్లిని ఆత్మీయంగా సత్కరించారు

**ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**


# 7న ఘనంగా జరిగే జగన్నాథ రథయాత్ర ఉత్సవాలకు తరలి రండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన సాంప్రదాయమైన శ్రీ జగన్నాథ రథయాత్రను ఈనెల 7న ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్సియస్నెస్ మరియు ఇస్కాన్ కూకట్పల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉత్సవ వివరాలను వెల్లడించారు. రానున్న ఆదివారం జరిగే ఈ రథయాత్ర ఉత్సవాలు మధ్యాహ్నం 2:30 గంటలకు నిజాంపేట్, హైదర్ నగర్ వద్ద ఉన్న భ్రమరాంబ మల్లికార్జున గార్డెన్ సమీపంలోని మైసమ్మ గుడి నుండి ప్రారంభం కానున్నాయని చెప్పారు. యాత్ర జేఎన్టీయూ ,వివేకానంద విగ్రహం, బిజెపి కార్యాలయం మీదుగా మెట్రో షాపింగ్ మాల్ వెనుక ఉన్న హుడా ట్రక్కు పార్కింగ్ కు రాత్ర 7:30 గంటలకు చేరుతుందని అన్నారు. అంజనీ కుమార్ అగర్వాల్ రథయాత్ర కమిటీ చైర్మన్ గా సాగుతున్న ఉత్సవాలలో అమెరికా, దక్షిణాఫ్రికా, రష్యా మరియు ఉక్రేన్ నుండి వచ్చిన బృందం సభ్యులు శ్రావ్యమైన కీర్తనలు, సంగీత వాయిద్యాలను వినిపించనున్నారని చెప్పారు. ఈ యాత్రలో పాల్గొనే భక్తులకు దాదావు 1500 కేజీల ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నామని తెలిపారు. వివిధ సంస్థలకు చెందిన నృత్య కారులు, సాంప్రదాయ కోలాటాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఐక్యతకు మారుపేరుగా సాగుతున్న ఈ రథయాత్రలో వేలాదిగా భక్తులు పాల్గొని భగవంతుని రథాన్ని లాగి తమ భక్తిని చాటుకోవాలని వారు కోరారు. అనంతరం జులై 9న క్లాసిక్ గార్డెన్స్ లో సాయంత్రం 5:30 గంటలకు చెప్పన్ భోగ్, కీర్తన, మహా హారతి, నృత్యం మరియు విందుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా వారు తెలిపారు. ఈ సందర్భంగా రథయాత్ర ఉత్సవాలకు చెందిన పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ కుకట్పల్లి ప్రెసిడెంట్ హెచ్ జి మహాశ్రీంగు దాస, అంజని అగర్వాల్, పురుషోత్తమ అగర్వాల్, డీకే ఛాయ దేవరూప దేవిదాసి, అంజన్ దేవి, చందనామాత, గిరి గోవర్ధన్ దాస, హరిదేవ్ రత్నలేక దేవి దాసి ,అమృత గోపాల దాస తదితరులు పాల్గొన్నారు

# తెలుగు సాహిత్యానికి వరం మన జ్ఞానపీఠం 'డా.రావూరి భరద్వాజ'

## 'రావూరి'ని విస్మరిస్తున్న 2 తెలుగు రాష్ట్రాలు..



ముషీరాబాద్/రవీంద్ర భారతి,మేజర్ న్యూస్ :డా.రావూరి భరద్వాజ తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసారు. సాహిత్యంలో దేశంలోనే ప్రతిష్టాత్మక సాహిత్యపురస్కారం జ్ఞానపీఠాన్ని అందుకున్నారు. కానీ మన రెండు తెలుగు రాష్ట్రాలు రావూరి జయంతిని అధికారింకంగా నిర్వహించడంలో విఫలమవుతున్నాయి. సాహితీది గ్గజం రావూరిని విస్మరిస్తుంది. ఎన్ని వినతి పత్రాలు అందించినా ప్రభుత్వాలు రావూరి సాహితీవైభవాన్ని గుర్తించడం లేదు. ఇకనైనా ప్రభుత్వాలు కదిలి రావూరి భరద్వాజ కీర్తిని నేటి తరాలకు, ముందుతరాలకు శాశ్వితంగా అందేలా కృషిచేయాలని సాహితీప్రపంచం కోరుతుంది! **రావూరి సాహితీప్రస్థానం ఇలా...** 1927జూలై5న అప్పటి నిజాం సంస్థానంలోని పరిటాల జాగీరులో ఉన్న మోగులూరు అనే గ్రామంలో జన్మించారు తెలుగు సాహిత్యంలో మూడో జ్ఞానపీఠాన్ని మనకు అందించిన డా.రావూరి భరద్వాజ.తల్లిదండ్రులు కోటయ్య,మల్లికాంబ.తండ్రి జాతీయోద్యమం, సంస్కరోద్యమాల్లో పాల్గొన్నారు. చదువు 7వ తరగతి వద్దే ఆగిపోయింది.ప్రజానాట్యమండలి కమ్యూనిస్టు భావజాలంతో బాల్యంలోనే సహజీవనం సాగింది.ప్రాచీన సాహిత్యం అధ్యయనం చేసి పద్యాలు రాయడం చిన్నతనంలోనే నేర్చుకున్నాడు రావూరి భరద్వాజ.1943-45మధ్య మిలటరీలో చేరి సేవలు అందించారు.1946లో నెల్లూరులోని జమీర్రైతు -పత్రికలో పనిచేసారు.ఈ పత్రికలో కథలు రాసి పేరుతెచ్చుకున్నారు.చలం సాహిత్యం ప్రభావంతో తనదైన శైలిని సాధించి కథలు రాసారు. 1948లో 'కాంతం'తో వివాహం.1949లో తెనాలి చేరుకున్నారు. ఆలపాటి రవీంద్రనాథ్ పత్రికలు-జ్యోతి,రేరాణి ,సినిమా -పత్రికల్లో పనిచేసారు.ఆంగ్ల భాషై పట్టుకూడా సాధించారు. 1956లో మద్రాసు చేరుకున్నారు.పత్రికలతో పాటు ఎన్నో ఉద్యోగాలు చేసారు. సినిమాలకూ రచనలు చేసారు. 1965లో పాకుడురాళ్ళు -నవల రాసారాఉ. ఈ నవలకు 2012లో జ్ఞానపీఠ్ పురస్కారం అందుకున్నారు రావూరి భరద్వాజ.1959లో ఆకాశవాణిలో ఉద్యోగం లభించింది.కవితలు, బాలసాహిత్యం, కథలు, నవలలు, సైన్స్ఫిక్షన్ ఇలా అన్ని ప్రక్రియల్లో రావూరి భరద్వాజ సాహిత్యసృష్టి జరిపి, జీవిత మథనంలో వచ్చిన సత్యాలను తెలుగు ప్రజలకు అందించారు. చరిత్రను సృష్టించారు.!! 2013అక్టోబర్ 18న 'రావూరి' ఈ లోకాన్ని వీడి వెళ్ళారు. తెలుగు సాహిత్యానికి వరం మన జ్ఞానపీఠం 'డా.రావూరి భరద్వాజ'

# టీమిండియాకు వాకింగ్ గ్రూప్ శుభాకాంక్షలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): 17 ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచ కప్ రెండోసారి సాధించిన భారత జట్టుకు అంబర్ పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ శుభాకాంక్షలు తెలిపింది. ఇటీవల ఇండియా క్రికెట్ టీం విజయ దుందుభి మోగించిన సందర్భంగా వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో భారత క్రికెట్ టీంకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు కుంబర్తి ప్రభాకర్, దయానంద్, వెంకటేశ్వర్లు ఆర్టీసీ రాములు, అశోక్, పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్, పద్మ పాండురంగం, రుద్రవు జగదీష్, దేవరుప్పుల ఆంజనేయులు, దేవరుప్పుల కుమారు, దేవరుప్పల బాలకృష్ణ, దేవరూప్పుల విజయ్ కుమార్, మల్లేష్ గౌడ్, నరసింహులు, శేఖర్, మనోజ్ యాదవ్, నక్క రమేష్ పాల్గొన్నారు.



# కబ్జా చేసిన పార్కును కాపాడిన ఈవిడిఎం అధికారులు



ఖైరతాబాద్ : జూబ్లీహిల్స్ లోని ఎమ్మెల్యే ఎంపీ కాలనీ రోడ్ నెంబర్ 10 సి అర్బన్ డ్రైవర్ సిటీ పార్కు పక్కన సుమారు 300 గజాల పార్కు స్థలాన్ని రాఘవేం ద్రరావు అనే వ్యక్తి కబ్జా చేశాడు. స్థానికులు జిహెచ్ఎంసి సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు ఈవీడియం అధికారులు కబ్జా చేసి నిర్మించిన గోడను ఈ వీడియో కమిషనర్ ఆదేశాల మేరకు డిఆర్ఎఫ్ సిబ్బందితో కూల్చివేతలు చేపట్టారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. ఇలాంటి పార్కు స్థలాలను కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈవిడిఎం అధికారులు, సర్కిల్ 18 టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుస్వరాల 'స్వర్ణ మంగళంపల్లి'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః సంప్రదాయ సంగీత కుటుంబం నుండి వచ్చారు మంగళంపల్లి స్వర్ణ(గగన్మహల్,దోమలగూడ,మూషీరాబాద్ నియోజకవర్గం) .ఎంఎ(ఆంగ్లసాహిత్యం), ఎంఎ (మ్యూజిక్) పూర్తిచేసారు..2యేళ్ళ వయస్సునుండే ఈ కోయిల తన గానాన్ని ప్రారంభించి 5యేళ్ళ వయస్సులోనే స్టేజీపై తన ప్రతిభ చాటింది. పువ్వు పుట్టగానే పరిమళం చిందుతున్నట్లు స్వర్ణ తన సంగీత చైతన్యాన్ని బాల్యంలోనే చూపడం విశేషం.బాల విశ్వకళ, బాలరత్న అవార్డులను బాల్యంలోనే సాధించారు.గత 20యేళ్ళుగా కర్ణాటక సంగీతప్రపంచంలో తనదై ముద్రవేస్తూ కీర్తిని సాధిస్తున్నారు స్వర్ణ మంగళంపల్లి.సంగీత శిరోమణి, సుస్వరాల స్వర్ణ బిరుదలను పొందారు . శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,(తిరుపతి) నుండి సంగీతంలో పీహెచ్డీ సాధించారు మంగళంపల్లి స్వర్ణ.సుసర్ల శివరాం గురువు వద్ద సంగీతం నేర్చుకున్నారు స్వర్ణ.1985 నుండి ప్రముఖ హైదరాబాద్ బ్రదర్స్ విద్వాంసుల వద్ద సంగీతంలో ఇప్పటికీ మెళకువలు నేర్చుకోవడం విశేషం.గురువు స్వర్ణ రూపొందించిన కర్ణాటక సంగీత సీడీని సింగపూర్లో ఆవిష్కరించారు. శివనవరత్నాలు ఆడియో క్యాసెట్ను ఆమె రూపొందించి విడుదల చేసారు.మ్యూజక్ వర్క్షాప్స్ నిర్వహించడం, సంగీత పోటీలకు జడ్జ్గా బాధ్యతలు నిర్వహించడం, యూనివర్సిటీలు నిర్వహిస్తున్న సంగీత పరీక్షలకు ఎక్జామినర్గా వెళ్ళడం, ఆకాశవాణిలో పలు సంగీత కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆన్లైన్లో మ్యూజక్లెస్సెన్స్ చెప్పడం ఇదీ మంగంపల్లి స్వర్ణ దినచర్య.ఆల్ఇండియా రేడియోలో బీ- హై గ్రేడ్ ఆర్టిస్టుగా ఎదిగారు.దేశవ్యాప్తంగా 300కు పైగా సంగీత వేదికలపై తన కచేరీలను ప్రదర్శించి ప్రతిభ చాటారు స్వర్ణ.చెన్నై ,నాగపూర్, ఇతర రాష్ట్రాల్లోని సంగీత సంస్థల నుండి ఎన్నో పురస్కారాలను స్వర్ణ తన సంగీత ప్రతిభతో సొంతం చేసుకున్నారు.ఈ సంగీత సాగరంలో తాను కోరుకున్న లక్ష్యాలను 'మంగళంపల్లి స్వర్ణ' సాధించాలని కోరుకుందాం!!


## నేడు నారాయణగూడలో ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ పంపిణీ

### సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని వెటర్నరీ హాస్పిటల్ లో పెంపుడు జంతువులకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆసుపత్రిలో మాట్లాడుతూ.. జూలై 6న వరల్డ్ జూనోసిస్ డే, వ్యాక్సిన్ డే లను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి తెలంగాణ ఎనిమల్ హస్బెండరీ డైరెక్టర్ ఐఏఎస్, డాక్టర్ బి గోపి పాల్గొంటున్నట్లు చెప్పారు. ఇండియన్ ఇమ్యునలాజికల్ వారు ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ వ్యాక్సిన్ ను పెంపుడు జంతువులకు తాము అందిస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా పెంపుడు జంతువు నుంచి మనుషులకు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదని తెలిపారు. కనుక ప్రతి ఒక్క పెంపుడు జంతువు ఉన్న యజమాని ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. నేడు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు డాక్టర్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

## 'తెలంగాణ స్త్రీసేవా సంస్థ' ప్రారంభం 7న



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ప్రారంభం అవుతుంది.ఈనెల 7న మధ్యాహ్నం 2గం.లకు బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం -ముషీరాబాద్లో ఈ వేడుక జరుగుతుంది. బి.శైలజ(స్టేట్ సిటిజన్స్ సిటిజన్స్ వెల్ఫేర్ క మిషనర్ )ము ఖ్య అతిథిగా హాజరవుతున్నారు.లలిత సంగీత గాయని హైమవతి భీమన్న సభాధ్యక్షత వహిస్తారు. వి.యతేంద్ర యాదవ్, పి.రాంచంద్రయ్య, డా.ఇ.భవాని, బి.వెంకటరాంరెడ్డి, డా.పి.మంగళ, డా.ఏపీ రావు , ఇ.ప్రకాశ్ రెడ్డి , లక్ష్మీరామ్మూర్తి, బి.లక్ష్మి, డి.లలితలు అతిథులుగా హాజరవుతున్నారు. ఈమేరకు సంస్థ అధ్యక్షురాలు డా. శోభాపేరిందేవి , జీ.బ్రమరాంబ, డి.హేమలత, ఎన్.సంధ్య, డీ.శైలజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. .

సూర్య
www.suryaa.com



# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

## - బోరబండ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో చిక్కుకొని గడిచిన కొన్ని మాసాలలో అనేక మంది తమ జేబులను కాళీ చేసుకున్నారు. ఇలాంటి సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తతో ఉండాలని బోరబండ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ వీరశేఖర్ ప్రజలకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం పీఎస్‌లో సీఐ మాట్లాడుతూ గత రెండు రోజులుగా నమోదు అయిన మూడు సైబర్ నేరాల వివరాలను తెలియ జేస్తు ఏపీలోని మచిలీపట్నంకు చెందిన అలీ రాజ పీఎస్ పరిధిలోని స్వరాజ్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి ఉన్న ఇందుస్‌ల్యాండ్ బ్యాంక్ క్రెడిట్ కార్డుకు ఇన్సూరెన్స్ ఆఫర్ వచ్చిందని ఫోన్ చేస్తు క్లెం చేయడానికి తాము పంపించిన లింక్‌పై వెంటనే క్లిక్ చేసి తమ వివరాలను అప్‌లోడ్ చేయమని చెప్పడంతో ఎలాంటి ఆలోచన చేయకుండా అలీ వారు చెప్పినట్టు చేశాడు. కొద్ది సమయంలోనే తన అకౌంట్ నుండి 70 వెయిలు మాయం కావండంతో సైబర్ నేరానికి గురి అయ్యానని తెలుసుకొని పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. విచిత్రంగా జరిగిన ఇంక రెండు కేసుల వివరాలు తెలియజేస్తు ఎర్రగడ్డలోని సుల్తాన్‌నగర్‌కు చెందిన శ్రీకాంత్ అను యువకునికి కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ పేరుపై ఒక ఫోన్ వచ్చింది మీరు బుక్ చేసిన ఫీడెక్స్ పార్సెల్‌లో డ్రగ్స్ లభ్యమయ్యాయి, వెంటనే స్కైప్ యాప్ డౌన్‌లోడు చేసుకొని తన వివరాలు నమోదు చేయాలని సూచిస్తు లేని యడల కఠిన చర్యలు ఉంటాయని భయాందోళనకు గురిచేశారు. వారు చెప్పిన విధంగా చేసిన శ్రీకాంత్ బ్యాంక్ అకౌంట్ నుండి 88888 రూపాయలు సైబర్ నేరగాళ్లు లాగేశారు. 3వ కేసులో పీఎస్ పరిధిలోని స్వరాజ్‌నగర్‌కు చెందిన అబ్దుల్ సలీంకు ఫోన్ చేసిన కేటు గాళ్ళు మీ పార్సెల్‌లో డ్రగ్స్ ఉన్నాయని మా వద్ద ఉన్న వివరాల ప్రకారం ఆదార్‌కార్డు, అలాగే ఫోన్ నెంబర్ మీది ఉండడంతో ఫోన్ చేస్తుమని తెలియజేస్తు తన అకౌంట్ వివరాలను తెలుసుకొని 20 వెయిల రూపాయాలను లాగేశారు. ముగ్గురు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లడుతూ బ్యాంక్, కస్టమ్స్ అలాగే ఏ ఇన్సూరెన్స్ కంపినీ ఆన్‌లైన్‌లో తమ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ డిటేల్స్ అప్‌లోడ్ చేయమని అడగరు, అలా ఫోన్ వచ్చిందంటే వివరాలు చెప్పకుండా ఫోన్ చేసిన కార్యాలయానికి వెల్లి పూర్తి వివరాలు తెలుసుకోవడతో ఇలాంటి నేరాల బారిన పడకుండా ఉంటారని పేర్కొంటు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ విరశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రీ స్కూల్ సిలబస్ ప్రకారం నెలవారి కార్యక్రమాలను అంగన్‌వాడి కేంద్రాలు చేపట్టాలి

## జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః స్కూల్ సిలబస్ ప్రకారం నెలవారి కార్యక్రమాలను అంగన్‌వాడి కేంద్రాలు చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండలోని బాపూనగర్ మందిర్ బస్తీ అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా అంగన్‌వాడి చిన్నారులతో కాసేపు సరదాగా మాట్లాడడం జరిగింది. అనంతరం ప్రీ స్కూల్ సిలబస్ ప్రకారం నెలవార ఆక్టివిటీస్ అన్ని కేంద్రాల్లో చేయించాలని ఆయన సూచించారు. ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడి టీచర్లు, కార్యకర్తలను ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహంచే విషయంలో బలోపేతం చేసేవిధంగా తగిన శిక్షణ,మీటింగ్స్ పెట్టాలని ఆయన ఆదేశించారు. అంగన్‌వాడి కేంద్రాలవద్దనున్న టాయిలెట్స్ రిపేర్‌కి ఎస్టిమేషన్ ఇవ్వాలని సూచించారు. కేంద్రాల్లో ఉన్న 4 రకాల గ్రోత్ మానిటరింగ్ పరికరాల పని తీరుని ఆయన గమనించారు. పిల్లలను స్కూల్ రెడినెస్ ఆక్టివిటీలో బాగా శిక్షణ ఇవ్వాలని



ఆయన సూచించారు. వీలు కలిగిన చోట్ల ఆధార్ క్యాంప్స్ నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఈ. అక్కేశ్వర్‌రావు, ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ దివ్య, అంగన్‌వాడి కార్యకర్త జయంతి రాణి తదితరులు పాల్గొన్నారు.

# కులగణన యాక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వంకు త్వరగా ఇవ్వండి

### బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావుకు జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి విజ్ఞప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో చేపట్టబోయే సామాజిక ఆర్థిక కులగణనకు సంబంధించి కార్యచరణ ప్రణాళికను త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వానికి అందజేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణమోహన్ రావు ను జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి నేతృాఎత్వంలో ఒక ప్రతినిధి బృాఎందం కలిసి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆయనకు ఒక వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం నాడు ఖైరతాబాద్ లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది అనంతరం దుండ్ర కుమారస్వామి విలేకరులతో మాట్లాడుతూ కుల గణన చేపట్టాలని చాలాకాలంగా బలహీనవర్గాలు కోరుతున్నారని ఆయన తెలిపారు. కాగా కులగణనకు కావలసిన మెథడాలజీ, ప్రశ్నావళి రూపకల్పన చేసి తమకు అందజేయాలని బీసీ కమిషన్ ను ప్రభుత్వం కోరినందున ఆ కార్యక్రమంలో పనిచేస్తున్న బీసీ కమిషన్ కలిసి త్వరితగతిన యాక్షన్ ప్లాన్ ను పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదించాలని తమ ప్రతినిధుల బృాఎందం చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృాఎష్ణమోహన్ రావు ను కోరినట్లు ఆయన వివరించారు. కమిషన్ సభ్యుడు సిహెచ్ ఉపేంద్ర మరియు పిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, ప్రొఫెసర్ బాలయ్య, సంచార కులాల సంఘం జాతీయ అధ్యక్షుడు నరహరి, ఉమేష్, వి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమావాస్యను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం మెయిన్ రోడ్ లో శ్రీ వాసవి సేవాదళ్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పర్రబహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాదళ్ సభ్యులు పడకంటి వెంకటేశం, తోట బిక్షపతి, పల్ల నాగరాజు, ఉప్పల రమేష్, ఉప్పల నాగరాజు, శివ కుమార్, శ్రీనివాస్, రాజు, సాయిలు, చక్రి, నందుగౌడ్, అరవింద్, సతీష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథుని రథయాత్రలో యువత పోటెత్తాలి

### మాత చందన పెంట్యాల పిలుపు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 7న జరిగే శ్రీ జగన్నాథుని రథయాత్రలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని మాత చందన పెంట్యాల పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. యువతలో రాను రాను భగవంతునిపై భక్తి సన్నగిల్లుతుందని అన్నారు. యువతకు దైవభక్తితో పాటు దేశభక్తి కూడా ఉండాలని చెప్పారు. జనరేషన్ లో వస్తున్న మార్పులు యువతను పెడదారి పట్టిస్తున్నాయని ఆవేదన చెందారు. దేవుని యెడల భక్తి తగ్గి పోవడం వలన యువతలో మానసిక ఆందోళనలను కలిగి మనోధైర్యం కోల్పోతున్నారని చెప్పారు. ప్రస్తుత యువత జీవన పోరాటంలో వచ్చే విపత్తులను ఎదుర్కోవాలంటే దైవచింతనే మార్గమని అన్నారు. మనసులోని విపత్తులు తొలగి శాంతంగా ఉండాలంటే భగవంతుని ఎడల మనసును లగ్నం చేయాలన్నారు. కనుక వచ్చే ఆదివారం జరగనున్న శ్రీ జగన్నాథుని రథయాత్రలో యువతి యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కృాఎష్ణ భగవానుని ఆశీర్వాదములను పొందాలని విజ్ఞప్తి చేశారు.

# నగరంలో చంద్రబాబుకు ఘన స్వాగతం

### స్వాగత రోడ్డు షోలో పాల్గొన్న ఎల్బీనగర్ దేశం నాయకులు

### తెలంగాణలో టీడిపి పూర్వ వైభవం సాధిస్తుందన్న గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవ సారి ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి హైదరాబాద్ నగరానికి వచ్చిన నారా చంద్రబాబునాయుడికి నగరంలో టీ. టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ స్వాగత కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం టీ. టిడిపి నాయకులు, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ దేశం కార్యదర్శి వెంకట్‌గాంధీ, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీపి అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత, సురేష్‌నాయుడు, కార్పెంటర్ శీను, కోదాటి సురేష్ తదితరులు పాల్గొని బేగంపేట్ విమానాశ్రయంలో చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ద్యేయంగా నిరంంతరం ప్రజల మధ్య ఉంటు అభివృద్దే ధ్యేయంగా పని చేసే చంద్ర బాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధిస్తుందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతాన్ని ముఖ్యంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన చంద్రబాబు నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందన్నారు.

## సుస్థిర వ్యర్థాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు




హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: 'సుస్థిర వ్యర్థాల నిర్వహణ - వృాఎత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఐపీఎల్ ఏ అంతర్జాతీయ ఫోరమ్ 2024 పెద్ది 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్చలు,విజ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ యేడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు ఈ సదస్సును హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదావు 60 దేశాల నుంచి 800 నుంది ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృాఎత్తాకార ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనేక ఇతివృాఎత్తాలు, వ్యర్థాలు, విధానాలు,నిబంధనలు,ఇంజనీరింగ్, సాంకేతికత, సామాజిక, వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలియజేశారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు,ప్లీనరీ చర్చలు, ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ప్యానెల్ చర్చలు వంటివెన్నో ఉంటాయన్నారు. విద్యారంగ ప్రతినిధులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలలో పనిచేసేవారు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య పరిరక్షణ సంస్థలు, ఇతర ఆసక్తిగల వారు సెప్టెంబర్ 15లోపు. - .. / .సమర్పించాలని వారు సూచించారు. నిర్దిష్ట ప్రవేశ రుసుము చెల్లించి వ్యక్తిగతంగా లేదా ఆన్ లైన్ లో సదస్సుకు హాజరు. కావచ్చని,అలాగే కాన్ఫరెన్స్ ఈ- ప్రొసీడింగ్ లను కూడా ప్రచురిస్తామన్నారు. ఈ సదస్సుతో పాటు, స్కూల్ కాంగ్రెస్, హ్యాకథాన్, ఇండస్ట్రీ ఎక్స్ పో, ప్రీ-కాన్ఫరెన్స్ డాక్టోరల్ వర్క్ షాప్ ను నవంబర్ 27న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె.ఘోష్ 98300 44464, నిర్వాహకుడు డాక్టర్ వై ఎల్.పీ. థోరన్ 888 678 5076 లను సంప్రదించాలని సూచించారు.

# విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ భూ ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లంపేట గ్రామం సర్వేనెంబర్ 170 / 3, 170/4,170/5, నందు 12.5 ఎకరాల భూమి లో తప్పుడు గ్రామపంచాయతీ అనుమతులు అంటూ 260 విల్లాల నిర్మాణం 2021లో చేయడం ఈ విల్లాల నిర్మాణానికి అనుమతులు లేవంటు, కత్వచెరువు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్లో 8 విల్లాల నిర్మాణాలు, ప్రభుత్వ భూమి ఆక్రమణ వంటి తదితర కారణాలపై దుండిగల్ పోలీస్ కేసు, రిజిస్ట్రేషన్ కాకుండా కుత్బుల్లాపూర్ ఎస్ఆర్ఓ కలెక్టర్ ఆదేశాల మేరకు చేయడం ఒకే ఎత్తయితే మళ్లీ హెచ్ఎండిఏ అధికారులు 2023లో రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన విజయలక్ష్మి విల్లాల కన్స్ట్రక్షన్ ఆక్రమణలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా, స్థానిక ప్రజా ప్రతినిధి సహకారంతో సర్వేనెంబర్ 170 /5 చూపిస్తూ హెచ్ఎండిఏ నుంచి నిర్మాణ అనుమతులు తెచ్చుకుని నిర్మాణం మాత్రం ప్రభుత్వ భూమి అయినా సర్వే నెంబరు 170/1 చేయడం దానికి రెవెన్యూ, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు సహకరించడం బహు విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు ప్రతిపక్ష పార్టీల ఫిర్యాదులు, పత్రిక విలేకరుల వరుస కథనాలు, విజయలక్ష్మి కన్స్ట్రక్షన్ లో కొనుక్కున్న కొనుగోలుదారులు నిరసనల, ధర్నాలు చేస్తున్న హెచ్ఎండిఏ అధికారులు మరొకసారి ప్రభుత్వ భూమిలో ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ 17 విల్లాల నిర్మాణంపై ఫిర్యాదులు రాగా ఎమ్మార్వో ఏప్రిల్ నెలలోనే హెచ్ఎండిఏకి 17 విల్లాలు ప్రభుత్వ స్థలంలో వస్తున్నాయని జాయింట్ సర్వే చేయాలని లెటర్ రాసిన హెచ్ఎండిఏ అధికారులు స్పందించకపోవడంపై స్థానిక జి.ఎల్.ఎస్ కాలనీ ప్రజల ఫిర్యాదు మేరకు నిజాంపేట్ బిజెపి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ అధికారులకు, ఆర్డీవో శ్యాం ప్రకాష్ కి ప్రత్యక్షంగా కలిసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే విచారణ జరిపి ప్రభుత్వ



స్థలం, కత్వ చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా అవసరాలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని అన్ని గ్రామాలను సమవృద్ధి చేశాం

● జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ● అభివృద్ధిలో భాగస్వామ్యులైన మండల పాలక వర్గం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 03): రాజకీయాలకతీంగా మండంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని, అభివృద్ధిలో సర్పంచ్‌లు, ఎంపీపీ, పాలక వర్గం భాగసామ్యులైనారని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. జడ్పీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని జిల్లా పరిషత్ కార్యాలయలంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జడ్పీటీసీకి ఘనంగా జన్మానించి వోడ్కోలు తెలిపారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాలు జిల్లాలోని జడ్పీటీసీలు అభివృద్ధి, సంక్షేమ పథకాలలో భాగస్వామ్యులు కావడం జరిగిందన్నారు.కందుకూరు మండలంలోని గ్రామాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమన్వయంలో పని చేశామన్నారు.గత ప్రభుత్వంలో మన ఊరు–మన బడి పథకంలో భాగంగా మండలంలోని పాఠశాలలను ఆధునీకరించమన్నారు.పల్లె ప్రకృతి వనాలు, ఓపెన్ జిమ్‌లు సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వైకుంఠదామాలు వంటి కార్యక్రమాలు తమ పదవి కాలంలో పూర్తి చేశామన్నారు. అభివృద్ధి నిరంతంరం జరిగే ప్రక్రియ అని,ఎంత చేసిన ఎక్కడో కొంత మిగిలే ఉంటుందన్నారు. ప్రజలకు మనం ఎంత నిస్వార్థంగా పని చేశాము అనేది శాశ్వతంగా నిలిచి పోతుతందన్నారు.ప్రజా సేవా చేయాలనుకునే వారికి మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నానని జడ్పీటీసీ పేర్కొన్నారు. పదవులు ఎవ్వరికి శాశ్వతంగా కాదు ఎవరైనా మాజీ కావల్సిందేని తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయిన, నా పూర్తి సహకారం ప్రజలు ఎల్లప్పుడు ఉంటుందని జడ్పీటీసీ ఈసందర్భంగా తెలిపారు.

# అక్రమ నిర్మాణలపై తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన సీపీఐ నాయకులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి గ్రామాలలోని సర్వే నెంబర్. 82,93,95,186,191,344 తదితర ప్రభుత్వ భూములు వాటిలో అక్రమ నిర్మాణలపై సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో శుక్రవారం బాచుపల్లి తహశీల్దార్ పుల్ సింగ్ చౌహాన్ కి పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక సార్లు జీఓ నెంబర్ 59 ప్రకారం ప్రభుత్వ స్థలలలో ఎలాంటి ఇళ్ళ నిర్మాణలు లేకుండా కేవలం ఖాళీ స్థలంలో జీఓ నెంబర్ 59 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. అలాంటి వాటిని మళ్ళీ పరిశీలించి వాటి రిజిస్ట్రేషన్లను ఆపివేయాలని అనేక సార్లు కలెక్టరుకు పిర్యాదు చేయడం జరిగిందని గుర్తుచేశారు. దానిపై స్పందించిన కలెక్టర్ వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు ఆదేశించారని అన్నారు. వాటి పై స్పందించిన తహశీల్దార్ వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.. కానీ ఇప్పడి వరకు అలాంటి స్థలాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కనుక వెంటనే సర్వే నెంబర్. 82, 93, 95 లో జరుగుతున్న కబ్జాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గ్రీన్ ఫిల్డ్ కు వెల్లె దారిలో కొంత మంది కబ్జాదారులు తప్పుడు పత్రలతో అక్రమ నిర్మాణాలు చేపట్టారని అన్నారు. అలాగే సర్వే నెంబర్ 344 చెరువు శఖం కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని అన్నారు. వాటిపై కూడా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే సర్వే నెంబర్. 90,94 పత్రలతో సర్వే నెంబర్ 191లో కబ్జా చేసి బహుళ అంతస్తులు, అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారని వాటి పై కూడా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అశి యాదయ్య, కె. మల్లయ్య, సిహెచ్. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐఐటి బాసరకి ఎంపికైన మిరియామి



మణికొండ, మేజర్ న్యూస్(జులై 03): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోటీగా చదువుతున్నార ని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. మణికొండ మున్సిపల్‌లోని జెడ్‌పిహెచ్ ఎస్ స్కూల్‌లో చదివే విద్యార్థిని ఎమ్. మిరియామి ఐఐఐటి బాసరకి ఎంపికైంది. ఈ సందర్భంగా మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మిరియామి ఎంపికైన సందర్భంగా ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఎందగాలని అభినందనలు తెలిపారు.

# మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు

★ ఎంపీటీసీల సేవలు మర్చిపోలేం ★ జీవితం అంతా ప్రజాసేవకే అంకితం



మంచాల, మేజర్ న్యూస్ (జులై 03) : ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవాన్ని ఎంపీడీవో బాల శంకర్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జాటోత్ నర్మద, జడ్పిటిసి మర్రి నిత్య, ఎంపిటిసిలను మండల ఎంపీడీవోతో పాటు, పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు శాలువలతో ఘనంగా సన్మానించారు. మంచాల నుండి బదిలీ అయిన ఎంపీడీవో శ్రీనివాస్‌ను పంచాయతీ కార్యదర్శులతో పాటు, ప్రజా ప్రతినిధులు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిటీసీలు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో నిధులు లేక గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయామని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అయినా నిత్యం ప్రజలలో ఉండే మా సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు తోడుగా ఉన్నామని చెప్పారు. ఐదు సంవత్సరాలలో పనిచేసిన రోజులను, అధికారులతో సమన్వయం చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రజా సమస్యలపై అధికారులతో దురుసుగా మాట్లాడినప్పుడు అది ప్రజల కోసమేనని వారు గుర్తు చేశారు. పార్టీలు వేరైనా అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్వరి, పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపీవో మధుసూదన చారి, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం



కొంపల్లి మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అరుణ జ్యోతి అనే పేద వైద్య విద్యార్థినికి ఇస్నాపూర్ మహేశ్వర్ మెడికల్ కాలేజ్ ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్నా విద్యార్థినికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షుడు మూడే రవి నాయక్ తెలిపారు. విద్యుత్ శాఖలో పని చేసే ఏఈ జి . లక్ష్మి తన పుట్టిన రోజు సందర్భంగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి కుటుంబ సభ్యులు లక్ష్మికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ వైద్య విద్యార్థిని అరుణ జ్యోతి ఎంబిబిఎస్ పూర్తి అయిన తర్వాత పేద ప్రజలకి వైద్య సదుపాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కుల్లయి నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్ .నగర తొలి మేయర్ డాక్టర్ బొంతు రామ్మోహన్ జన్మదిన వేడుకలు చర్లపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కన్యక పరమేశ్వరి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ హాజరయ్యారు. కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ బొంతు రామ్మోహన్ నగర అభివృాఎద్ధి కోసం తగిన కృాఎషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ దాచా అశోక్ గుప్త, నాయకులు కాసుల పోచయ్య గౌడ్,బత్తుల శ్రీకాంత్ యాదవ్,బాల్ నర్సింహ, భిక్షపతి,తండ యాదగిరి,చిందం బాల్ నర్సింహ,హరి నాయి, భాషా భాయ్ ,కరీమ్ ,మల్లేష్ ,రాజేష్,శ్రీను,దయాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,పలుగుల మహేందర్,శ్రీ చరణ్,ఫణీంద్ర గోపాల్, ఎల్లయ్య ,దీప్తి అరుణ,మున్నీ,శిరీష,గిరిజ,మనీషా, తదితరులు పాల్గొన్నారు ..